తూర్పున అప్పుడప్పుడే తెల్లవారబోతోంది. ప్రశాంతంగా ఉంది ఆకాశం. అస్తమించడానికి సిద్ధంగా ఉన్న నెలవంక. తమ మెరుపును కొద్దికొద్దిగా పోగొట్టుకొంటున్న నక్షత్రాలు. చూస్తున్నవారికి వీడ్కోలు ఇస్తున్నాయి. దూరంగా మైక్‌లోంచి సుప్రభాతం. అలా ప్రాతఃకాలంలో హాయిని గొలిపే వాతావరణంలో అలా అలా నడుస్తూ లోకం ఎలా మేల్కొంటుందో



# మార్నింగ్ వాక్

యలమర్తి అనూరాధ

చూడాలనిపించింది. ఇంటి నుంచి బయలుదేరాను. పని మనుషులు త్వరత్వరగా కళాపి చల్లి ముగ్గులు పెట్టేస్తున్నారు. దేశం అభివృద్ధి చెందుతుంటే మన సంప్రదాయాలు మరుగునపడతాయి. అంటారు చాలామంది. అది ఎంత వరకు నిజం? నా ప్రశ్నకు సమాధానం నిరాశనే ప్రసాదించింది— గృహలక్ష్మి చేయవలసిన పని మరొక స్త్రీ చేస్తోంది కూలికి.

అంతవరకు ప్రశాంతంగా ఉంది. కాని. ఇప్పుడిప్పుడే శక్తిని పుంజుకున్నట్లు కార్లు, బస్సులు ఒక్కొక్కటే పోతున్నాయి. రోడ్డు ప్రక్కనే వణికిపోతూ పడుకున్నాడు ఒక ముసలి తాత. జాలి, బాధ సుడులు తిరుగుతోంది. కానీ చలిని ఆపటానికి నేను వేసుకున్న శాలువాను కప్పలేను. అది మా అత్తగారు ప్రేమగా ఇచ్చిన కానుక. అది ఇచ్చేస్తే నా భార్య పెట్టే ఏడుపు ముఖం చూడలేను.

రైలు పట్టాలు మెలికలు తిరిగిపోతూ మానవ జీవితపు వంకరలని చూపిస్తున్నట్లున్నాయి. ఎర్రటి ముద్దలా ప్రవేశిస్తున్నాడు రవి. ప్రకృతిని ఎంత చూసినా తనివి తీరదు. చూసిన కొద్దీ మారే రంగులు మాంత్రికుడు మాయల్లాలా ఉంటాయి. దృష్టి పేవ్‌మెంట్ మీదికి మరలింది. ఇది మా హక్కు అన్నట్లు నిద్రపోతున్నారు కొందరు వరుసగా. కొంతలో కొంత మేలు వీళ్ళకు కప్పుకుందుకు దుప్పటయినా ఉంది. రవ్వంత తృప్తి మదిలోకి వచ్చింది. కానీ అసలు ఇలా ఎందుకు జరుగుతోంది? కొందరికి మూడు అంతస్తుల భవనాలు ఎందుకు నిలయం కావాలి? మరి కొందరికి తమ రిక్షాలే నివాసాలు. రైల్వే స్టేషన్. బస్టాండులే వారి ఇళ్ళు ఎందుకవ్వాలి? ఎక్కడుంది లోపం?

డబ్బుగలవాడు మిద్దె మీద మిద్దె కడుతుంటే మిగతా వాళ్ళు బీదలు కాక ఎలా మిగులుతారు? ఒకప్పటి బిచ్చగాడు లాటరీ టిక్కెట్టుతో లక్షాధికారి అయినా పది పైసలు రాల్చటానికి, జేబులో చెయ్యి దూర్చటానికి గంటన్నరసేపు ఆలోచిస్తాడు. మనుషుల మనస్తత్వాలు ఇలా ఉండబట్టే దేశం ఇలా తగలడుతోంది— స్వగతంలో అనుకుంటూ ముందుకు కదిలాను. పగలు అనే పేరుతో జరిగే అరాచకాలన్నిటిని చూడటానికి సిగ్గుపడుతున్నాను అన్నట్లున్నాడు సూర్యుడు. చలికి లుంగ చుట్టుకుపోయిన బీద శరీరాలు ఆ వేడి కిరణాలకు మెల్లమెల్లగా లేస్తున్నాయి. తనను తనే నమ్మలేని ఈ లోకంలో ఇతరుల మీద నమ్మకాన్ని ఎలా పెట్టుకోగలం? ప్రశాంతత కోసం వెదుకులాడుతూ నేను వస్తే ఈ ఉదయం నాకు అశాంతినే ఇచ్చింది. ఈ జనులు పడుతున్న అవస్థలు చూడలేక మార్నింగ్ వాక్‌కి తిలోదకాలు ఇచ్చి ఇంటి ముఖంపట్టా.

సహచర్యం అంటే... జతగా కలిసి పని చేయడం!



ఫోర్ హేన్స్ డబుల్ యాక్షన్ టూత్ బ్రష్ లాగా. పళ్లను శుభ్రం చేయడం మరియు చిగుళ్ల మాలిష్ జతగా చేసే ఏకైక బ్రష్!

ఫోర్‌హేన్స్

టూ-ఇన్-వన్ టూత్ బ్రష్




రెగ్యులర్ డీలక్స్, అడల్ట్ మరియు జూనియర్ రకాలలో లభ్యం.

324F 232 TL